

2లో

## సబ్ రిజిస్ట్రార్ ఔట్.. మిగతా వారి వంతు ఎపుడు?

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 26 ఆదివారం సంపుటి : 27 సంచిక : 260

# భూ అక్రమార్కుల నుండి ప్రాణహాని.. కాపాడండి



### - జిల్లా ఎస్పీని కోరిన మార్కాపురం భూ బాధితులు

అగ్ని న్యూస్, ఒంగోలు: తమ పూర్వీకుల ఆస్తిని కొంతమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆక్రమించుకొని అడ్డుపడితే చంపేస్తామంటూ బెదిరిస్తున్నారని వారి నుండి ప్రాణ రక్షణ కల్పించాలని మార్కాపురం భూ బాధితులు కొందరు శనివారం జిల్లా ఎస్పీ మల్లికార్జున కలిసి ఫిర్యాదు చేశారు. మార్కాపురం మండలం దరిమడుగు గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి జవ్వాజి రంగారెడ్డి,మాజీ ఎంపీటీసీ బట్టగిరి తిరుపతిరెడ్డి, నాగరాజప్ప గౌడ్ ల నుంచి ప్రాణహాని ఉందంటూ వివరించారు. మార్కాపురం ఎమ్మెల్యే సోదరుడు కృష్ణమోహన్ రెడ్డి తమ భూముల ఆక్రమించుకున్నారని, బినామీ పేర్లతో రిజిస్టర్ చేయించుకున్నారంటూ దరిమడుగు గ్రామానికి చెందిన ముదిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎస్పీకి ఫిర్యాదు చేశారు. చెరువు ఆక్రమించుకోవడం, అడ్డు పడితే పక్కనే ఉన్న మాభూమి కూడా ఆక్రమించుకున్నారంటూ ఆయన ఆరోపించారు. మార్కాపురం పట్టణానికి చెందిన పోరెడ్డి పద్మావతినాగిరెడ్డి,ఎస్పీని కలిసి ఎమ్మెల్యే సోదరుడు కృష్ణమోహన్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు. తమ భూమిని ఆక్రమించుకొని తమను చంపుతామంటూ హెచ్చరిస్తున్నారని వాపోయారు. మార్కాపురం పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు రామడుగు గోపి,రాచపూడి జ్యోతి లు ఎస్పిని కలిసి జవ్వాజి రంగారెడ్డి, బట్టగిరి తిరుపతిరెడ్డి, నాగరాజప్ప లపై ఫిర్యాదు చేశారు. భూ ఆక్రమాలలో పాలుపంచుకున్న ఎర్రగొండపాలెం సబ్ రిజిస్టర్ ను సస్పెండ్ చేశారే కానీ ఇంతకన్నా ముందు అప్పటి మున్సిపల్ కమిషనర్ అహ్మదును, సర్వేయర్ శివ శంకర్ లను ఎందుకు సస్పెండ్ చేయలేదంటూ గోపి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను తమ అధికారం అడ్డం పెట్టుకొని లోపరుచుకొని ఆ ముగ్గురు ఇష్టారీతిన భూములను ఆక్రమించుకుంటున్నారని గోపి ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట మార్కాపురం భూ బాధితుల ఆవేదన లతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. 2లో

## టీడీపీ అధికారంలోకి రాగానే...

### వైసిపి నేతలు ఆక్రమించిన భూములు తిరిగి అప్పగిస్తాం

- ఆక్రమించిన భూములు ఎవరు కొనుగోలు చేయొద్దు
- క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి



7లో

## వైఎస్సార్సీపి నాయకుల పై తప్పుడు ఆరోపణలు తగదు

- కెపి కృష్ణమోహన్ రెడ్డి



8లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth

26 ఆదివారం,నవంబర్ 2023

## సబ్ రిజిస్ట్రార్ ఔట్.. మిగతా వారి వంతు ఎపుడు?

అగ్ని న్యూస్, మార్కాపురం: జిల్లాలో డాక్యు మెంట్ల రిజిస్ట్రేషన్లలో అక్రమాలకు పాల్పడ్డ ముగ్గురు సబ్ రిజిస్ట్రార్లను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. శాఖాపరమైన విచారణలో నకిలీ డాక్యుమెంట్స్ తో రిజిస్ట్రేషన్ లు చేసినట్లు వెల్లడికావడంతో ఒంగోలు రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న సబ్‌జిస్ట్రార్లు 1, 2, రమణకుమార్, రామకృష్ణ లను,యర్రగొండపాలెం సబ్ రిజిస్ట్రార్ జ్ఞాన సుందరరాజులను సస్పెండ్ చేశారు. మార్కాపురంలో రూ.16 కోట్ల విలువైన భూములను నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేసినట్లు తేలడంతో వైపాలెం ఎస్ఆర్  పై వేటుపడింది. అదేక్రమంలో మండువవారి పాలెంలోని మహానాడు భూములకు నకిలీ పత్రాలతో జీపీఏ ఇచ్చినట్లు తేలడంతో ఒంగోలులో సీనియర్ అసిస్టెంట్, గిద్దలూరు ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్గా పనిచేస్తున్నకృష్ణమోహన్ని ఈనెల 20న స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. కాగా మార్కాపురం భూముల వ్యవహారంలో వై.పాలెం ఎస్ఆర్ ను సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు, మునిసిపల్ కమిషనర్, సర్వేయర్ లపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని బాధితులు ప్రశ్నిస్తున్నారు. మిగిలిన వారిని సస్పెండ్ చేయకపోవడం, తన భూమి కాకపోయినా తప్పుడు ఆధారాలతో అమ్మిన ఆకుల గాలెయ్య ను అరెస్టు చేయడం లో తాత్సారం చేయడం పట్ల ప్రజల్లో అసహనం వ్యక్తం అవుతోంది.మరి సిట్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారో వేచి చూడాల్సిందే.

## భూ అక్రమార్కుల నుండి ప్రాణహాని.. కాపాడండి

జిల్లాలో సీట్ ఏర్పాటు చేసినప్పటికీ మార్కాపురం ప్రాంతంలో భూ ఆక్రమణలకు పాల్పడిన ఒక్కరిని కూడా ఇప్పటివరకు అరెస్టు చేయలేదు అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా జిల్లా ఎస్పీ మలిక గార్గ్  త్వరలోనే భూ బాధితులకు న్యాయం జరుగుతుందంటూ హామీ ఇచ్చారని, పలువురు బాధితులు అగ్ని న్యూస్ కి తెలియజేశారు.

పంతులు మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## బాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరిత గతిన పూర్తి చేయాలి



అగ్ని న్యూస్, కొనకనమిట్ల:బాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరిత గతిన పూర్తి చేయాలని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సూచించారు. కొనకనమిట్ల మండలంలోని పెదారికట్ల,ఇరసలగుండం, సిద్దవరం,గొట్లగట్టు  గ్రామాలలో శనివారం  కందుల నారాయణరెడ్డి పర్యటించారు.  ఈ సందర్భంగా బూత్ కమిటీ సభ్యులతో సమావేశమై భవిష్యత్తు గ్యారెంటీ బాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని వచ్చే వారం లోపు నియోజకవర్గంలోని ప్రతి బూత్ లో  భవిష్యత్తు గ్యారంటీ బాట్ రిజిస్ట్రేషన్  ప్రక్రియ పూర్తి చేయాలని  బూత్ కమిటీ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో మండల పార్టీ అధ్యక్షుడు మోర బోయిన బాబురావు, తర్లుపాడు మండల పార్టీ అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి,ఆయా గ్రామాల బూత్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు  పాల్గొన్నారు.

### ఆ రోడ్డు మార్గంలో  ప్రయాణమంటే

# నరకయాతన



అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలో కొండపేట అండర్ రైల్వే బ్రిడ్జి రోడ్డు మార్గం గుండా వెళ్లాలంటే ప్రజలు నరకయాతన చెందుతున్నారు. రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా ఆ ప్రాంతంలో రోడ్డు మొత్తం గుంతల మయంగా మారింది. చిన్నపాటి వర్షానికి నీరంతా అక్కడ చేరినది.పాముల పల్లె గేటు మార్గం గత మూడు రోజుల నుంచి మూసి వేసిన కారణంగా పాముల పల్లె, నల్లబండ కొండపేట ,అంబవరం జయరాంపురం గ్రామ ప్రజలు వెళ్లాలంటే ఈ మార్గం గుండా వెళ్లాలి  ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ప్రజలు  కోరుచున్నారు.

## ట్రాఫిక్ కు అంతరాయం కల్పిస్తే చర్యలు



అగ్ని న్యూస్, మార్కాపురం: ట్రాఫిక్ కు అంతరాయం కల్పిస్తే చర్యలుంటాయని ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణుడు తెలిపారు. డీ ఎస్ పి వీర రాఘవరెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణంలోని దోర్నాల బస్టాండ్ ఏరియాలో ట్రాఫిక్ కు అంతరాయం కలిగించే వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరస్తున్నట్లు ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణుడు ఏ ఎస్ ఐ మునాఫ్,రత్నం లు తెలిపారు. ఈ నేపథ్యంలో దోర్నాల బస్టాండ్ నందు ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న కూరగాయల వ్యాపారిపై పెట్టి కేసు నమోదు చేశారు. అదేవిధంగా పట్టణంలోని రహదారులపై రోడ్డుకు అడ్డంగా ఉండి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించే వారిపై పెట్టి కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అల్లావుద్దీన్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయిలోనూ పతకం సాధించి మంచి పేరు తేవాలి



అగ్ని న్యూస్, మార్కాపురం: రాష్ట్ర స్థాయిలోనూ పతకం సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని హెచ్ యం చంద్రశేఖర రెడ్డి తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న షేక్ నాగుర్ వలీ, అఖిల్ , తొమ్మిదవ తరగతి విద్యార్థి రాఘవ నాయక్, ఎనిమిదవ తరగతి విద్యార్థి సంతోష్ లు ఒంగోలులో జిల్లా స్థాయి యస్ జీ యఫ్ కారమ్స్ పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ పాఠశాల నుంచి కారమ్స్ లో జిల్లా స్థాయిలో ప్రతిభ ను చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ,వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ యం శ్యాం సుభాకర్, తెలుగు ఉపాధ్యాయుడు రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.జాహ్నవి ప్రియ, క్రిష్ణ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులువిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలి



అగ్ని న్యూస్, గిద్దలూరు:బూత్ లెవెల్ లో త్వరగా కమిటీ లు పూర్తి చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు భవనాసి వెంకట రామాంజనేయులు మండల బీజేపీ అధ్యక్షులకు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస రెడ్డి జిల్లా పర్యటన లో భాగంగా గిద్దలూరు అసెంబ్లీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో నాలుగు నెలల్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందనీ పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ సమావేశం పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో జరిగిన ఈ సమావేశం లో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,నియోజక వర్గ కో కన్వీనర్ గుమ్మా రాముడు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్య వర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, జిల్లా ఎస్ సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, నియోజక వర్గ ఓ బి సి మోర్చా అధ్యక్షులు బాదుల్ల,నియోజక వర్గ వాల్ రైటర్స్ ఇంఛార్జి కంచెర్ల ప్రవీణ్ గౌడ్ ,పట్టణ బి జె వై యం అధ్యక్షులు ఆలపాటి సాయి చరణ్,రూరల్ బీజేపీ అధ్యక్షుడు కె తిరు పాల్ రెడ్డి, పట్టణ కార్య దర్శి కొప్పరపు నాగేశ్వర రావు,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫార్మసీ రంగంలో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలి




అగ్ని న్యూస్, మార్కాపురం: ఫార్మసీ రంగంలో ఉన్న అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలని కళాశాల సెక్రెటరీ డాక్టర్ ఆదిమూలపు సతీష్ తెలిపారు. 62వ జాతీయ ఫార్మసీ వారోత్సవాల్లో 5వ రోజు భాగంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జార్జి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై రాజా జయరావ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది.ప్రజలకు మందుల వాడకం పై అవగాహన కల్పిస్తూ ఈ ర్యాలీ పట్టణ పురవీధుల్లో మొత్తం కొనసాగింది. ఈ కార్యక్రమంలో డా. సతీష్ మాట్లాడుతూ నేడు ప్రపంచ దేశాల్లో ఫార్మసీ రంగానికి ఎనలేని ఆదరణ ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై రాజా జయరావు, డాక్టర్ వై. సునీత, డాక్టర్ కే.అశోక్, ఎస్ డి ముజీబ్, సురేష్, షేక్ దిల్షాద్, కృపాల్, శివ ఉపాధ్యాయులు, 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్నిన్యూస్ The Power Of Truth

26 ఆదివారం,నవంబర్ 2023

## శ్రీ అభయ ఆంజనేయ స్వామికి వెండి కిరీటము బహుకరణ



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని దరిమడుగు బ్రిడ్జి దగ్గర ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం నందు శనివారము దాతలు గొల్ల ప్రసాదరావు వారి ధర్మపత్ని అపర్ణ ల చేతుల మీదుగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారికి వెండి కిరీటము బహుకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్ ను సందర్శించిన

### అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి



అగ్ని న్యూస్, గిద్దలూరు: నంద్యాల రోడ్ లో ఉన్న ప్రభుత్వ బాలికల ఎస్సీ హాస్టల్ 1ను,సబ్ జైల్ ను అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ పరిశుభ్రతను,గదులను, వంటశాలను పరిశీలించారు. విద్యార్థులను హాస్టల్ వసతి, భోజనం, చదువు గురించి తెలుసుకుని, హాస్టల్ వార్డెన్ కు దోమలు రాకుండా కిటికీలకు మెస్ లు కొట్టించమని పలు సూచనలు చేశారు.అదే విధంగా విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి బాల్యవివాహాలు,చైల్డ్ లేబర్ గురించి తెలియజేశారుసబ్ జైల్‌ను కూడా పరిశీలించి ముద్దాయిల కేసు వివరములు,భోజనాల గురించి,పరిశుభ్రత గురించి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వై.విమలమ్మ,పారా లీగల్ వాలంటీర్ అద్దంకిమధుసూధనరావు, జైల్ సూపరింటెండెంట్ యు.లింగారెడ్డి బాలికలు పాల్గొన్నారు.స్వామి దేవస్థానం నందు శనివారము దాతలు గొల్ల ప్రసాదరావు వారి ధర్మపత్ని అపర్ణ ల చేతుల మీదుగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారికి వెండి కిరీటము బహుకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మానవ.. ఆర్థిక అభివృద్ధికి విద్య కీలకం – ఎంపీడీవో తోట చందన




అగ్ని న్యూస్,మార్కాపురం: మానవ అభివృద్ధికి, ఆర్థిక అభివృద్ధికి విద్య కీలకమని యంపిడిఓ తోట చందన తెలిపారు. స్థానిక డ్వాక్రా బజార్‌లో యంపిడీఓ నేతృత్వంలో లింగ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం నెల రోజుల పాటు జరిగే కార్యక్రమం అని యంపిడీఓ తెలియజేశారు. ఈ కమిటీ మహిళలపై లింగ ఆధారిత హింస, రక్తహీనత, బాలికా విద్య, బాల్య వివాహాల నిషేధంతో సహా 4 థీమ్‌లను కలిగి ఉందన్నారు.విశాఖ మార్గదర్శకాల ప్రకారం పని ప్రదేశాల్లో వరుస వేధింపులు,వర్క్ ప్లేస్‌లో మహిళలపై లైంగిక వేధింపుల సమస్యల పరిష్కారానికి అంతర్గత సంప్రదింపుల కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు. బాల్య వివాహం అరికట్టడం వల్ల బాలికకు శారీరక, మానసిక సమస్యలు తలెత్తకుండా అడ్డుకుంటుందని, బాల్య వివాహాల కేసులను నివేదించాలని ఆమె పేర్కొన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు అవగాహన కల్పించాలని, అలాంటి పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని ఆమె కోరారు. అలాగే రక్తహీనత గురించి కూడా అవగాహన, విద్య యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ తన చదువులే తనను ఈ స్థాయికి చేర్చాయని పేర్కొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం రమేష్‌బాబు, మండల సమాఖ్య అధ్యక్షుడు, వీఓఏలు, తదితరులు పాల్గొన్నారు.



## లింగ ఆధారిత హింసను వ్యతిరేకిద్దాం

అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడు లోని వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయంలో లింగ వివక్షతకు వ్యతిరేకంగా జాతీయస్థాయిలో ఎన్ఆర్ఎల్ఎం జూమ్ మీటింగ్ ద్వారా మహిళా సంఘ సభ్యులకు రూపొందించిన కార్యక్రమాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాలలో అన్ని స్వయం సహాయక సంఘాలలో పాఠశాల విద్యార్థులకు అన్ని శాఖల సహకారంతో లింగ వివక్షత, బాల్యవివాహాలు,రక్తహీనత,బాలికల విద్యా ఆవశ్యకత ఈ నాలుగు అంశాల పైన నాలుగు వారాలపాటు అందరికీ అవగాహన కల్పించడం ,ర్యాలీల ద్వారా సమావేశాల ద్వారా వ్యాసరచన పోటీల ద్వారా ముగ్గుల పోటీల ద్వారా అవగాహన కల్పించటం జరుగుతుంది అని తెలియజేసారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ ఎస్ నరసింహులు, విద్యాశాఖాదికారి దేవరకొండ సుజాత, శ్రీనిధి మేనేజర్ సులోచన పాల్గొని లింగ వివక్ష పై మహిళల కు తెలియజేయటం జరిగింది .అనంతరం అధికారులు మహిళా సంఘ సభ్యులు వివోఏలు కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ సెంటర్లో లింగ వివక్షత పై నినాదాలు చేసి మహిళలందరూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమం ఏపీయం పిచ్చయ్య, సిసి సాయిలు వివో ఏలు మండల సమైక్య కార్యవర్గ సభ్యులు అకౌంటెంట్ శ్రీదేవి గ్రామ సంఘ వివో ఏలు మహిళలు పాల్గొన్నారు.

# వేతనాలు ఇవ్వండి జగనన్నా!

## - మూడు నెలలు గా

## వేతనాలు లేని వాలంటీర్లు




అగ్ని న్యూస్, మార్కాపురం: కొత్త గా వాలంటరీలు గా విధుల్లో చేరిన 31 మంది కి గడిచిన మూడు నెలలు గా వేతనాలు రాలేదని వాలంటీర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగనన్న మాకు పెండింగ్ జీతాలు విడుదల చేసి ఆదుకోవాలని మనవి చేసుకుంటున్నామని తెలిపారు.

# వేడుకగా చెన్నకేశవస్వామి శాంతి కళ్యాణం





అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం లో స్వామి వారి శనివారపు శాంతి కళ్యాణం కమనీయంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు స్వామివారి ఉత్సవ మూర్తులను నేత్రపర్వంగా అలంకరించారు. మద్యమండపంలో స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఉభయదారులు గా బచ్చు రాంప్రసాద్ దంపతులు,కదం శ్రీనివాసరావు దంపతులు, మాణిక్యం వెంకట రవికుమార్ దంపతులు,అచ్యుత చిన్న సుబ్బారావు దంపతులు,పేర్ల చెంచు సుబ్రహ్మణ్యందంపతులు,అమిరెడ్డి చెన్నారెడ్డి దంపతులు,ఉప్పాల అనిల్ కుమార్ దంపతులు, తాడిపత్రి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు, ఏల్చూరి కృష్ణ కిషోర్ దంపతులు వ్యవహరించారు. కార్యక్రమాలను ఈఓ గొలమారు శ్రీనివాస రెడ్డి,కళ్యాణ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# తిరుమల నాధుని పూజల్లో గోవింద స్వాములు



అగ్ని న్యూస్, పెద్దారవీడు: కార్తీకమాసం పురస్కరించుకొని ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. పెద్దారవీడు మండలం రాజంపల్లి గ్రామం లోని గొడ్రాలికొండ తిరుమల నాధ దేవస్థానంలో కార్తీక వాసం సందర్భంగా తెల్లవారుజాము నుండి భక్తులుపోటెత్తారు. పూజారి భవాని ప్రసాద్ ,స్వామివారికి పూజలు ప్రత్యేక నిర్వహించారు. గోవింద నామ స్మరణతో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. గోవింద మాలదారులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.

# గజ్జలకొండ లో భవిష్యత్తు కు గ్యారెంటీ



అగ్ని న్యూస్, మార్కాపురం:మండలంలోని గజ్జలకొండ గ్రామంలో టీడీపీ నాయకులు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి గజ్జలకొండ గ్రామం లో పర్యటించారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ సభ్యులతో సమావేశంమై "భవిష్యత్తు గ్యారెంటీ" బాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని వచ్చే వారంలోపు నియోజకవర్గంలోని ప్రతి బూత్ లో భవిష్యత్తు గ్యారంటీ బాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని బూత్ కమిటీ కన్వీనర్లు,బూత్ కమిటీ సభ్యులకు,తెలుగుదేశం నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో ఆయా బూత్ కమిటీ సభ్యులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# టీడీపీ అధికారంలోకి రాగానే...

## వైసిపి నేతలు ఆక్రమించిన భూములు తిరిగి అప్పగిస్తాం

**- ఆక్రమించిన భూములు ఎవరు కొనుగోలు చేయొద్దు**

**- క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి**

అగ్ని న్యూస్, మార్కాపురం: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారం రాగానే మార్కాపురం నియోజకవర్గంలో వైసిపి నేతలు ఆక్రమించుకున్న భూములను తిరిగి బాధితులకు అప్పగిస్తామని టిడిపి మార్కాపురం నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జికందుల రామిరెడ్డి భరోసా ఇచ్చారు. శనివారం ఆయన తన స్వగృహంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతల ఆక్రమణల్లో ఉన్న భూములను ఎవరు కొని మోసపోవద్దని హితవు పలికారు. ఎమ్మెల్యే సోదరుడు శుక్రవారం మీడియా సమావేశంలో అసంబద్ధ ప్రేలాపనలు మాట్లాడాడని, అతని ప్రోద్బలంతోనే వారి స్వంత పత్రికలో సర్వే నంబర్ 1119 లో 20 ఎకరాలు తమ కుటుంబం ఆక్రమించుకుందని తాటికాయ అంత అక్షరాలతో వ్రాయించాడని ఆరోపించారు. ఒంటరి నాగేశ్వరావు అనే వ్యక్తి పత్రికా ముఖంగా తమగ్గాని, తమ పూర్వీకులకు గాని మార్కాపురంలో ఎటువంటి పొలాలు లేవని అనవసరంగా తమను ఈ వివాదంలో ఆ దినపత్రిక లాగిందని వాపోయారని రామిరెడ్డి పేర్కొన్నారు. తమ పూర్వికులు అప్పట్లోనే డబ్బు చెల్లించి ఆ పొలాన్ని కొనుగోలు చేశారని తెలియజేశారు. మార్కాపురం ముఖ్య నేత అతని సోదరుడు పూర్తిగా భూకబ్జాల బురద లో కూరుకుపోయారని ,అ బురద ను తమకు అంటించాలని చూస్తున్నారని అది మీ తరం కాదన్నారు. ఈమధ్యనే ఇక మీరు,మీ అనుచరులు సర్వే నంబర్ 236 /3సి,236/31లలో ఉన్న దళితుల స్మశాన భూమిని సైతం ఆక్రమించబోయారని దానిని దళితులు తీవ్రంగా ప్రతిఘటించి మిమ్ములను వెంట పడ్డారని, ఉన్నతాధికారులకు సైతం కంప్లైంట్ ఇచ్చారని గుర్తు చేశారు. మీ కుటుంబ బాధితులైన మందిరెడ్డి భాస్కర్ రెడ్డి, రామడుగు రమేష్, మందటి శివారెడ్డి, పోరెడ్డి నాగిరెడ్డి, రాచపూడి జ్యోతి కుమార్ తదితర 15 మంది మీ భూ బాధితులు జిల్లా ఎస్పీని కలిసి మీ భూకబ్జాల గురించి ఫిర్యాదు చేసింది వాస్తవం కాదా! అని ప్రశ్నించారు. నిన్నటివరకు మీ సహచరుడు వైసిపి పార్టీ నాయకుడైన పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి మీ భూ అక్రమాలపై రోజుకో పత్రిక సమావేశం పెట్టి ఈ భూభాగోతాల గురించి ప్రజలకు వెల్లడించడం వాస్తవం కాదా అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మీకు మార్కాపురం లో ఒక్క కుటుంబం ఓటు వేసినా కూడా మీ అవినీతి అరాచకం భూకబ్జాలను సమర్ధించడమేనని తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు.



# వైఎస్సార్సీపి నాయకుల పై తప్పుడు ఆరోపణలు తగదు

అగ్ని న్యూస్, మార్కాపురం: టిడిపి నేతల భూ దందాలు బయట పెట్టడంతో పాటు వారి ఆదాయానికి గండి కొట్టాననే ఉద్దేశ్యంతోనే వైఎస్సార్సీపి నాయకుల పై టీడీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని వైసిపి యువనేత కెపి కృష్ణ మోహన్ రెడ్డి ఆరోపించారు. టీడీపీ నేత తప్పుడు ఆరోపణలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని కృష్ణ మోహన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత రెండురోజులుగా టిడిపి నేతల భూ కబ్జాలు బయటపడటంతో ప్రజల దృష్టిని మరల్చేందుకు తమకు అనుకూలమైన వ్యక్తులను ఒంగోలు ఎస్పి కార్యాలయానికి పంపించి తమపై తప్పుడు ఆరోపణలు చేయిస్తూ రాజకీయ లబ్ది పొందేందుకు కుట్రలు చేస్తున్నారనీ కృష్ణ మోహన్ రెడ్డి ఆరోపించారు. ఇలాంటి ఛీప్ ట్రిక్స్ ని ప్రజలు పట్టించుకోరని, వాస్తవాలేమిటో అందరికీ తెలుసునని ఆయన అన్నారు. ప్రజల్లో తగ్గిపోతున్న తమ రాజకీయ ప్రాభవాన్ని కాపాడుకునేందుకు టిడిపి నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదని హితవుపలికారు. ప్రజలకు మంచి చేస్తే వారు గుర్తు పెట్టుకుంటారని, తప్పుడు ఆరోపణలు చేయిస్తూ ప్రజల్లో ఉండాలనుకుంటే తగిన సమయంలో కచ్చితంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)